EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

4PM

www.suryaa.com

ఆదివారం

01-02-2026

పేజీలు: 02





## ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టం

ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని అమలు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి నిర్మలమ్మ తెలిపారు. సరళతరం చేసిన ఫారాలు త్వరలో అందుబాటులోకి వస్తాయన్నారు. సామాన్యులు సైతం ఫైల్ చేసేలా మార్పులు ఉంటాయన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ .. ఆదివారం రోజు వార్షిక బడ్జెట్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కొత్త ఆదాయపు పన్ను చట్టంపై కీలక ప్రకటన చేశారు. 1961- ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కొత్త ఆదాయపు పన్ను చట్టంపై గత బడ్జెట్‌లోనే ప్రకటన చేయగా.. ఇది 2026, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. 2025, జులైలోనే దీనిని నోటిపై చేశారు. అంతకుముందు ఆదాయపు పన్ను చట్టంలో కఠిన నిబంధనలు ఉండగా.. ఇప్పుడు వీటిని సరళతరం చేశారు.

# యువత ఆకాంక్షలకు అద్దంపట్టేలా బడ్జెట్‌ను రూపొందించాం

## 9వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఏకంగా 9వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆమె.. ఫార్మా విద్య, పరిశోధనకు జాతీయ స్థాయిలో మూడు కొత్త విద్యా సంస్థలను స్థాపించినట్లు తెలిపారు. సంస్కరణలు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం 7 శాతం వృద్ధితో ముందుకు సాగుతున్నామని చెప్పారు. పవిత్ర మాఘపూర్ణిమ రోజున బడ్జెట్ ప్రవేశపెడుతున్నామని, ప్రపంచ మార్కెట్లతో భారత్‌ను అనుసంధానిస్తున్నామని నిర్మలాసీతారామన్ అన్నారు. ఎగుమతులపై ఆధారపడటం తగ్గించుకున్నట్లు తెలిపారు. వికసిత భారత్‌లో భాగంగా యువత ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్‌ను రూపొందించామని చెప్పారు. పేదలు, బలహీన వర్గాలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధి కోసం కేంద్రం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. ఇది కర్తవ్యభవన్‌లో రూపొందించిన మూడో బడ్జెట్ అని ఆర్థిక మంత్రి చెప్పారు. నైపుణ్యం, పోటీతత్వం, ఉత్పాదకతతో భారత్‌ను ప్రపంచస్థాయికి తీసుకెళ్తామని అన్నారు. అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం ఉండేలా చూస్తామన్నారు. 2025 ఆగస్టు తర్వాత 350 సంస్కరణలు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆర్థిక ప్రణాళికలపై అంతర్జాతీయ పరిణామాల ప్రభావం ఉందన్నారు. అదేవిధంగా జీఎస్టీ, లేబర్‌కోడ్ తదితర రంగాల్లో సంస్కరణలు తీసుకొచ్చినట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఛాంపియన్ ఎంఎస్‌ఎంఈ ల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. రూ.10 వేల కోట్లతో వచ్చే ఐదేళ్లకు బయోఫార్మా శక్తి పథకం తీసుకొస్తున్నట్లు చెప్పారు.



### దేశంలో 3 యుర్వేద ఆస్పత్రుల ఏర్పాటు

దేశంలో మూడు ఆయుర్వేద ఆస్పత్రులను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. అలాగే ఆయుష్ కేంద్రాల అప్‌గ్రేడేషన్, సంప్రదాయ వైద్య పరిశోధనకు జామ్‌నగర్‌లో పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ప్రైవేటు రంగంలో పశువైద్య, డయాగ్నస్టిక్స్ ఏర్పాటుకు ప్రోత్సాహం, యువత కోసం వైద్య రంగంలో కొత్త కోర్సులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## బడ్జెట్‌లో ఏ రంగానికి ఎంత బడ్జెట్

| రంగం | కేటాయింపు |
|---|---|
| రవాణా రంగం | రూ.598,520 కోట్లు |
| రక్షణ రంగం | రూ.5,94,585 కోట్లు |
| గ్రామీణాభివృద్ధి రంగం | రూ.2,73,108 కోట్లు |
| హోంశాఖ | రూ.2,55,234 కోట్లు |
| వ్యవసాయం, అనుబంధ రంగాలు | రూ.1,62,671 కోట్లు |
| విద్యా రంగం | రూ.1,39,289 కోట్లు |
| ఇంధన రంగం | రూ.1,09,029 కోట్లు |
| ఆరోగ్య రంగం | రూ.1,04,599 కోట్లు |

### 7 రైలు కారిడార్లు ప్రకటన

ముంబై నుండి పూణే
పూణే నుండి హైదరాబాద్
హైదరాబాద్ నుండి బెంగళూరు
బెంగళూరు నుండి చెన్నై
హైదరాబాద్ నుండి చెన్నై
ఢిల్లీ నుండి వారణాసి
వారణాసి నుండి సిలిగురి



### ఎన్నారైలకు గుడ్ న్యూస్

విదేశాల్లో ఉంటున్న భారతీయులకు గుడ్‌న్యూస్ తెలిపింది కేంద్రం. భారత స్టాక్ మార్కెట్‌లో పెట్టే పెట్టుబడుల పరిమితి పెంపునకు అవకాశం ఇచ్చింది. అలాగే మూలధన వ్యయం రూ.12.2లక్షల కోట్లకు పెంచింది. 5 లక్షల జనాభా దాటిన నగరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ తెలిపారు. 5 ప్రాంతీయ వైద్య కేంద్రాలు, విద్య, వైద్య పరిశోధనలు సంస్థల ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.





## బడ్జెట్ వేళ భారీగా దిగొస్తున్న బంగారం, వెండి ధరలు

కొన్ని రోజులుగా శరవేగంగా దూసుకెళ్లిన బంగారం, వెండి ధరలు ఇప్పుడు దిగి వస్తున్నాయి. కేంద్ర బడ్జెట్‌వేళ దేశీయ కమొడిటీ మార్కెట్‌లో ఈ రెండు లోహాల ధరలు 9 శాతం మేర క్షీణించాయి. ఇప్పటికే రికార్డు గరిష్ఠాలకు చేరుకున్న బంగారం, వెండి ధరలు.. లాభాల స్వీకరణ కొనసాగుతుండటంతో ఆదివారం దిగివచ్చాయి. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో ఏప్రిల్ కాంట్రాక్ట్ బంగారం ధర ఆదివారం 9 శాతం పతనం అయ్యింది. 10 గ్రాముల బంగారం ధర ఒక్కరోజులోనే రూ.13,711 క్షీణించి రూ.1,38,634కు చేరింది. అంతకుముందు గురువారం ఒక్కరోజే పసిడి ధర రూ.31,617 (17.2 శాతం) మేర పతనమైంది. దాంతో రూ.1,93,096 నుంచి ఒక్కసారిగా రూ.1,52,345కు చేరింది. వెండి ధరల్లోనూ పతనం కొనసాగుతున్నది. రికార్డు గరిష్ఠాల వద్ద ట్రేడర్‌లు లాభాల స్వీకరణకు దిగుతుండటంతో మార్చి కాంట్రాక్ట్ వెండి ధర ఒక్క రోజులోనే రూ.26,273 (9 శాతం) పతనమై రూ.2,65,652కి చేరింది. శుక్రవారం ఒక్కరోజే వెండి కిలో ధర రూ.1,07,968 క్షీణించి రూ.2,91,925కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితులు, బడ్జెట్‌వేళ మదుపర్ల అప్రమత్తత కారణంగా బంగారం, వెండి ధరలు పతనమవుతున్నాయని అనలిస్టులు చెబుతున్నారు. కాగా ఇవాళ ఆదివారం కావడంతో ప్రపంచ ఫ్యూచర్ మార్కెట్లు ఇవాళ పనిచేయడం లేదు.




## నిర్మల సీతారామన్ 9వ బడ్జెట్ స్పీచ్






### బయోఫార్మా మ్యాన్యుఫ్యాక్చరింగ్ హబ్ కోసం రూ. 10 వేల కోట్లు

కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెట్టి ప్రసంగిస్తున్నారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ మాదిరిగా మా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. బయోఫార్మా మ్యాన్యుఫ్యాక్చరింగ్ హబ్ కోసం రానున్న ఐదేళ్లలో రూ. 10 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పారు.

### జనవరిలో జీఎస్టీ వసూళ్లు 1.93 లక్షల కోట్లు

జనవరిలో స్థూల GST వసూళ్లు 6.2% పెరిగి రూ.1.93 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ప్రధానంగా దిగుమతుల నుండి అధిక ఆదాయం లభించింది. మొత్తం వాపసులు 3.1% తగ్గి రూ.22,665 కోట్లకు చేరుకున్నాయి. అయితే నికర GST వసూళ్లు జనవరిలో 7.6% పెరిగి రూ.1.71 లక్షల కోట్లకు చేరుకున్నాయి. సెప్టెంబర్ 22, 2025 నుండి అమలులోకి వచ్చిన తర్వాత దాదాపు 375 వస్తువులపై GST రేట్లు తగ్గించింది కేంద్రం. దీని వలన వస్తువులు చౌకగా మారాయి. అలాగే గతంలో లగ్జరీ, పొగాకు సంబంధిత ఉత్పత్తులపై మాత్రమే పరిహార సెస్ విధించింది.

### బడ్జెట్ వేళ నిర్మలమ్మ ప్రత్యేక చీరకట్టు

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. ఈ సందర్భంగా ఆర్థికశాఖ కార్యాలయం బయట బడ్జెట్ ట్యాబ్‌ను ప్రదర్శించారు. సాంప్రదాయ ఎరుపు రంగు బాహీ-ఖాతా శైలి బ్యాగ్‌లో ఉన్న డిజిటల్ టాబ్లెట్‌ను చేతిలో పట్టుకుని కనిపించారు. అనంతరం ఆర్థికశాఖ కార్యాలయం నుంచి బయల్దేరి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసేందుకు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు.

### 200 పాయింట్లకు పైగా పెరిగిన సెన్సెక్స్..

సెన్సెక్స్ రోజు కనిష్ఠ స్థాయి నుండి 200 పాయింట్లకు పైగా పెరిగింది. నిఫ్టీ 25,350 సమీపంలో ఉంది.. మార్కెట్ పెరుగుదలకు బడ్జెట్‌పై ఉన్న ఆశావాదం కీలక కారణాలలో ఒకటిగా చెబుతున్నారు. మొదట నష్టాలతో ప్రారంభమైన స్టాక్ మార్కెట్లు.. లాభాల్లోకి వచ్చాయి..

### ప్రతి జిల్లాల్లో బాలిక హస్టల్

ప్రతి జిల్లాలో బాలికల హాస్టళ్లను నిర్మించనున్నట్లు ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించింది. మూడు కొత్త ఎయిమ్స్‌లను కూడా ప్రకటించారు. బడ్జెట్‌లో ప్రభుత్వం యువతపై ప్రత్యేక దృష్టి సారిస్తుట్లు మంత్రి తెలిపారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

బడ్జెట్‌లో తగ్గేవి.. పెరిగేవి

## తగ్గనున్న ధరలు ఇవే..

- సోలార్, లెదర్ ఉత్పత్తుల ధరలు తగ్గనున్నాయి.
- బీడీలు, బ్యాటరీలపై ధరలు తగ్గనున్నాయి.
- సీఎన్‌జీ, బయోగ్యాస్ ధరలు తగ్గనున్నాయి.
- క్యాన్సర్, షుగర్ మందుల ధరలు తగ్గనున్నాయి.
- షూస్, దుస్తుల ఎగుమతి
- 7 తీవ్రమైన వ్యాధులకు మందులు
- మత్స్యకారులకు ఎగుమతులు చౌకగా ఉంటాయి.
- విమాన పరికరాల ధరలు
- విదేశాల్లో చదువుకోవడం, విదేశీ ప్రయాణం ధరలు తగ్గనున్నాయి. చదువులు, వైద్యంపై TCS 5% నుంచి 2% తగ్గించారు.

### పెరగనున్న ధరలు ఇవే..

- ఫార్వర్డ్ ట్రేడింగ్
- ఖనిజాలు
- స్క్రాప్
- మద్యం, సిగరేట్లు

### బడ్జెట్ 2026 ముఖ్యాంశాలు:

- బయో ఫార్మా రంగానికి రూ.10 వేల కోట్లు
- ఏపీ, ఒడిశా, తమిళనాడు, కేరళలో గనుల కారిడార్
- మూడు డెడికేటెడ్ కెమికల్ పార్క్‌ల నిర్మాణం
- ప్రస్తుతమున్న NIPERs ఆధునీకరణ
- దేశంలో 2 హైటెక్ టెక్నాలజీ రూమ్స్ ఏర్పాటు
- కంటైనర్ నిర్మాణ రంగానికి రూ.10 వేల కోట్లు
- దేశంలో కొత్తగా మూడు కెమికల్ రీసెర్చ్ పార్కులు
- సెమీకండక్టర్ మిషన్ కోసం రూ.40 వేల కోట్లు
- జౌళి రంగానికి కేంద్ర బడ్జెట్‌లో చేయూత
- మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణం
- సెమీ కండక్టర్ మిషన్ 2.0 ప్రారంభం
- త్వరలో నేషనల్ ఫైబర్ స్కీమ్ ప్రారంభం
- టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి కొత్త పథకం
- దేశంలో కొత్త మెగా టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు
- ఖాదీ, హ్యాండ్లూమ్, హస్తకళల ప్రోత్సాహానికి పథకం
- అత్యంత నాణ్యత కలిగిన క్రీడా వస్తువుల తయారీకి పథకం
- 200 పారిశ్రామిక క్లస్టర్స్ ఆధునీకరణకు చేయూత
- ఆత్మనిర్భర్ భారత్‌కు రూ.2 వేల కోట్లు
- SME రంగానికి రూ.10 వేల కోట్లు
- మైక్రో సెక్టార్‌కు రూ.2 వేల కోట్లు
- ఆత్మనిర్భర్ భారత్‌కు రూ.2 వేల కోట్లు

### సెమీకండక్టర్ మిషన్ కోసం
## రూ. 40 వేల కోట్లు

ప్రపంచస్థాయి జౌళి ఉత్పత్తుల తయారీపై ఫోకస్

మెగా టెక్స్‌టైల్స్ పార్కుల ఏర్పాటు

మహాత్మాగాంధీ గ్రామ స్వరాజ్ ఇనీషియేటివ్ - (ఖాదీ, చేనేత ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం)

## భారీ నష్టాలతో..

స్టాక్ మార్కెట్ గందరగోళంలో ఉంది. బడ్జెట్ రోజున స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. స్టాక్ మార్కెట్ 2,000 పాయింట్లకు పైగా సెన్సెక్స్ పడిపోయింది. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటి నుండి స్టాక్ మార్కెట్ గణనీయమైన క్షీణతను చూసింది.




### బడ్జెట్ వేళ నిర్మలమ్మ
## ప్రత్యేక చీరకట్టు

ఇక నిర్మలా సీతారామన్ ప్రతీసారి బడ్జెట్ ప్రవేశపట్టే సమయంలో ప్రత్యేక చీర ధరించి కనిపిస్తున్నారు. ఈ సారి తమిళనాడు కాంచీపురం పట్టు చీరను ధరించారు. ఊదా రంగు గీసిన ఈ చీర.. కాఫీ బ్రౌన్ బార్డర్, లేత బంగారు గోధుమ రంగు చెక్కులతో ఉంది. చేతితో నేసిన ఈ కాంచీపురం చీరను ధరించి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు వచ్చారు.

## సామాన్యులకు అనుకూలంగా ఆదాయపు పన్ను చట్టంలో మార్పులు

సామాన్యులు సైతం ఆదాయపు పన్నును ఫైల్ చేసేలా పన్ను చట్టంలో మార్పులు తీసుకురానున్నట్లు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఫైల్ చేసే ఫారాలను త్వరలో అందుబాటులోకి వస్తాయన్నారు. అలాగే రహదారి ప్రమాదాల పరిహారం వడ్డీపై పన్ను తొలగింపు ఉంటుందని, సవరించిన పన్ను రిటర్నుల దాఖలు గడువు పెంపు ఉంటుందని అన్నారు. డిసెంబర్ 31 నుంచి మార్చి 31 వరకు పొడిగింపు, విదేశీ యాత్రలపై ట్యాక్స్ తగ్గింపు ఉంటుందన్నారు. చదువులు, వైద్యంపై టీసీఎస్ 5శాతం నుంచి 2శాతానికి తగ్గింపు అందించనున్నట్లు చెప్పారు. అలాగే మ్యాన్‌పవర్ సరఫరా చేసే సంస్థలపై టీడీఎస్ తగ్గిస్తున్నట్లు చెప్పారు.

### 17 క్యాన్సర్ ఔషధలపై పన్ను తగ్గింపు


కేంద్ర బడ్జెట్‌లో క్యాన్సర్ రోగులు ఉపయోగించే 17 ఔషధాలపై పన్ను తగ్గించింది. సెంట్రల్ ఎక్సైజ్ నుంచి బయో గ్యాస్ ద్వారా ఉత్పత్తయ్యే సీఎన్‌జీకి మినహాయింపు ఇచ్చింది. అలాగే మైక్రో అవెన్స్‌పై పన్ను తగ్గింపు, పౌర విమానాల విడిభాగాలపై పన్ను తగ్గిస్తూ ప్రకటించారు కేంద్ర మంత్రి.

### ట్యాక్స్‌చెల్లింపుదారులను శుభవార్త

ట్యాక్స్ చెల్లించేవారికి బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం భారీ శుభవార్త అందించింది. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ దాఖలు చేసేందుకు గుడువును మరింత పొడిగించారు. ఐటీఆర్ 1, ఐటీఆర్ 2 దాఖలు చేయడానికి జులై 1 వరకు సమయమిచ్చారు. ఇక ఆడిట్ కాని వ్యాపార కేసులు, ట్రస్ట్‌లకు ఆగస్ట్ 31 వరకు గుడువు పొడిగిస్తున్నట్లు ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

### రూ.36 వేల కోట్లకే
# 30 అపాచీ హెలికాప్టర్‌లు

అగ్రరాజ్యం అమెరికా తన మిత్రదేశమైన ఇజ్రాయెల్‌కు భారీ రక్షణ సాయాన్ని ప్రకటించింది. ముఖ్యంగా 4 బిలియన్ డాలర్లు (సుమారు రూ.36 వేల కోట్లు) విలువైన 30 అత్యాధునిక అపాచీ హెలికాప్టర్లను అందించే ఒప్పందానికి ఓకే చెప్పింది. ఈ భారీ ఒప్పందంతోపాటు ఇతర యుద్ధ పరికాలను కూడా అందించాలని ట్రంప్ నిర్ణయించారు. గాజాలో ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతున్న నేపథ్యంలోనే.. అమెరికా మొత్తంగా 6.7 బిలియన్ డాలర్ల భారీ ఆయుధ ప్యాకేజీ ఇజ్రాయెల్‌కు అందబోతుండడంతో.. అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇజ్రాయెల్ భద్రతే లక్ష్యంగా అమెరికా ఈ శక్తిమంతమైన 30 యుద్ధ హెలికాప్టర్లతో పాటు వీటికి సంబంధించిన అనుబంధ పరికరాలను అందించనుంది. ఇజ్రాయెల్ తన ఆత్మరక్షణ సామర్థ్యాన్ని నిరంతరం సిద్ధంగా ఉంచుకోవడంలో సహాయపడటం.. అమెరికా జాతీయ ప్రయోజనాలకు అత్యంత కీలకమని యుఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ అత్యాధునిక హెలికాప్టర్లు ఇజ్రాయెల్ వాయుసేన దాడి సామర్థ్యాన్ని అసాధారణ రీతిలో పెంచనున్నాయి. తాజా ఒప్పందంలో కేవలం హెలికాప్టర్లు మాత్రమే కాకుండా 1.8 బిలియన్ డాలర్ల విలువైన 'జాయింట్ లైట్ టాక్టికల్




వెహికల్స్'ను విక్రయిస్తున్నారు. అమెరికా ప్రతి సంవత్సరం ఇజ్రాయెల్‌కు బిలియన్ల కొద్దీ డాలర్ల విలువైన సైనిక సహాయాన్ని అందజేస్తూ వస్తోంది. అయితే తాజాగా ప్రకటించిన ప్యాకేజీలో విక్రయాలతో పాటు అదనపు రక్షణ సామగ్రి కూడా ఉండటం గమనార్హం. ఇజ్రాయెల్‌కు తిరుగులేని మద్దతు ఇస్తామని ఇప్పటికే డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేసిన నేపథ్యంలో ఈ ప్రక్రియ మరింత వేగవంతం అయింది. అక్టోబర్‌లో అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్-హమాస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ప్రస్తుతం అమలులో ఉంది. రెండేళ్ల పాటు సాగిన భీకర యుద్ధం ఈ ఒప్పందంతో కొంత సద్దుమణిగింది. అయితే ప్రస్తుత కాల్పుల విరమణ రెండో దశలో ఉందని, హమాస్‌ను పూర్తిగా నిరాయుధీకరించడమే తమ తదుపరి లక్ష్యమని ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్‌కు అందుతున్న ఈ భారీ ఆయుధ సంపత్తి ప్రాంతీయ సమతుల్యతపై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది చర్చనీయాంశంగా మారింది. 2023 అక్టోబర్ 7వ తేదీన హమాస్ జరిపిన మెరుపు దాడిలో 1,221 మంది ఇజ్రాయెలీలు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో అత్యధికులు సామాన్య పౌరులే కావడం గమనార్హం. దీనికి ప్రతిచర్యగా ఇజ్రాయెల్ గాజాపై చేపట్టిన సైనిక చర్యలో ఇప్పటి వరకు కనీసం 71,667 మంది పాలస్తీనీయులు మరణించినట్లు గాజా ఆరోగ్య శాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఈ రక్తపాతానికి ముగింపు పలికేందుకు కాల్పుల విరమణ కుదిరినప్పటికీ.. ఇజ్రాయెల్ తన రక్షణ వ్యవస్థను పటిష్టం చేసుకునే దిశగా అమెరికాతో ఈ భారీ ఒప్పందాన్ని ఖరారు చేసుకుంది.

## చంద్రబాబు పాత్ర లేదు.. స్కిల్ కేసులో ఈడీ క్లారిటీ

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సీఎం చంద్రబాబు నాయుడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ క్లీన్ చిట్ ఇచ్చింది. రెండు రోజుల క్రితం విశాఖపట్నంలోని కోర్టులో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్‌ను ఈడీ దాఖలు చేసింది. ఈ కేసులో చంద్రబాబుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధం లేదని ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కాంట్రాక్ట్‌లో చంద్రబాబు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని కేసు నమోదు చేశారు. 2023 సంవత్సరంలో ఈ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసి.. దాదాపు 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉంచింది జగన్ ప్రభుత్వం. అయితే, ఆంధ్రప్రదేశ్ సీఐడీ ఇప్పటికే ఈ కేసులో చంద్రబాబుకు ఎలాంటి పాత్ర లేదని స్పష్టం చేసి, విజయవాడ ఏసీబీ కోర్టులో కేసును విత్‌డ్రా చేసుకుంది. తాజాగా ఈడీ కూడా తమ దర్యాప్తులో చంద్రబాబు పాత్ర లేదని స్పష్టం చేసింది. ఈ కేసులో



మిగతా వ్యక్తుల పాత్రపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జ్‌షీట్ ఫైల్ చేసింది. ఈ కేసులో ప్రభుత్వం నుంచి 10 శాతం నిధులు తీసుకుని వాటిని షెల్ కంపెనీల ద్వారా మళ్లించి పన్ను ఎగవేతకు పాల్పడ్డారని డిజైన్ టెక్, సిమెన్స్ కంపెనీల అధికారులపై కేసులు నమోదయ్యాయి. వీరిపైనే ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది ఈడీ. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన తర్వాత ప్రభుత్వానికి ఏం సంబంధం ఉంటుందని అప్పట్లోనే టీడీపీ నేతలు ప్రశ్నించిన విషయం తెలిసిందే.



### అమెరికా సెక్స్ కుంభకోణంలో
# మమ్దానీ తల్లి పేరు

అగ్రరాజ్యం అమెరికాలో జరిగిన అతిపెద్ద సెక్స్ కుంభకోణం గురించి అందరికీ తెలిసిందే. అయితే ఈ కేసులో ఇప్పటికే అనేక మంది రాజకీయల నాయుకులు, సినీ ప్రముఖుల పేర్లు ఉండడం.. అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ముఖ్యంగా అమెరికా న్యాయశాఖ శుక్రవారం విడుదల చేసిన సుమారు 30 లక్షల పేజీల డాక్యుమెంట్లు, వేల సంఖ్యలో వీడియోలు, లక్షకు పైగా ఫోటోల్లో దిగ్గజ రాజకీయ నేతలు, టెక్ కుబేరులతో పాటు భారత సంతతికి చెందిన ప్రముఖుల పేర్లు కూడా వెలుగులోకి వచ్చాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, జో బైడెన్, ట్రంప్ కుమార్తె ఇవాంక సహా ఎలాన్ మస్క్, న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ తల్లి, ప్రముఖ దర్శకురాలు మీరా నాయర్ పేరు కూడా వినిపిస్తుండగా.. ఇప్పుడిది హాట్ టాపిక్‌గా మారింది.

ఘిస్లేన్ మాక్స్‌వెల్ ఇంట్లో పార్టీ..
2009లో మీరా నాయర్ దర్శకత్వం వహించిన అమేలియా సినిమా విడుదలైన సమయంలో.. ఎప్‌స్టీన్ ప్రధాన అనుచరురాలు, లైంగిక నేరాల్లో దోషిగా తేలిన ఘిస్లేన్ మాక్స్‌వెల్ నివాసంలో ఒక పార్టీ జరిగినట్లు ఈ పత్రాలు చెబుతున్నాయి. అలాగే 2009 అక్టోబర్ 21వ తేదీన పబ్లిసిస్ట్ పెగ్గి సీగల్.. జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు పంపిన ఒక ఈమెయిల్‌లో ఈ పార్టీకి సంబంధించిన పూర్తి వివరాల గురించి ప్రస్తావించారు. ఆరోజు రాత్రి పార్టీ ముగిసిన వెంటనే పెగ్గి సీగల్ ఈ మెయిల్ పంపినట్లు ఆధారాలు కూడా లభించాయి.

బిల్ క్లింటన్, జెఫ్ బెజోస్ కూడా..
ఈ రహస్య పత్రాల్లోని ఈ మెయిల్ ప్రకారం.. ఘిస్లేన్ మాక్స్‌వెల్ నివాసంలో జరిగిన ఆ విందులో అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌తో పాటు మీరా నాయర్ కూడా పాల్గొన్నారు. "నేను ఇప్పుడే ఘిస్లేన్ నివాసం నుంచి బయటకు వచ్చాను. అక్కడ సినిమా ఆఫ్టర్ పార్టీ జరిగింది. బిల్ క్లింటన్, జెఫ్ బెజోస్, దర్శకురాలు మీరా నాయర్ తదితరులు అక్కడ ఉన్నారు" అని పెగ్గి సీగల్ తన మెయిల్‌లో పేర్కొన్నారు. అయితే మీరా నాయర్ రూపొందించిన ఆ సినిమా పట్ల అతిథుల స్పందన అంతంతమాత్రంగానే ఉందని.. మహిళలు మాత్రం ఆ చిత్రాన్ని ఇష్టపడ్డారని ఆ మెయిల్‌లో రాశారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. 2012 నవంబర్‌లో ఎప్‌స్టీన్, మస్క్ మధ్య జరిగిన ఈమెయిల్ సంభాషణలు కూడా ఇప్పుడు బయటపడ్డాయి. ఎప్‌స్టీన్ సొంత దీవికి హెలికాప్టర్‌లో ఎంతమంది వస్తున్నారని మస్క్‌ను ప్రశ్నించగా.. "నేను, తులాలా (మస్క్ మాజీ భార్య) వస్తున్నాం. మీ ఐలాండ్‌లో అన్నిటికంటే వైల్డెస్ట్ పార్టీ ఏ రోజు ఉంటుంది?" అని మస్క్ బదులు ఇచ్చినట్లు ఆ పత్రాల్లో ఉంది. ఈ సంభాషణలు అప్పట్లో ఎప్‌స్టీన్‌తో మస్క్‌కు ఉన్న సాన్నిహిత్యాన్ని వెల్లడిస్తున్నాయి.

ప్రకంపనలు సృష్టిస్తున్న 30 లక్షల పత్రాలు
జెఫ్రీ ఎప్‌స్టీన్ మరణించినప్పటికీ.. ఆయనకు సంబంధించిన చీకటి సామ్రాజ్యం తాలూకు వివరాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తూనే ఉన్నాయి. తాజాగా అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన 30 లక్షల పేజీల డాక్యుమెంట్లలో.. 1,80,000 ఫోటోలు, 2,000 వీడియోలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎంతోమంది ప్రముఖుల పేర్లు ఈ రికార్డుల్లో ఉండటంతో భవిష్యత్తులో మరిన్ని సంచలనాలు వెలుగు చూసే అవకాశం ఉంది. బకింగ్‌హామ్ ప్యాలెస్‌కు కూడా ఎప్‌స్టీన్‌కు ఆహ్వానం అందిందనే వార్తలు ఈ పత్రాల ద్వారా బలాన్ని పుంజుకుంటున్నాయి.

పేరు ఉన్నంత మాత్రాన దోషులు కాదు..
న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో పేరు ఉన్నంత మాత్రాన సదరు వ్యక్తులు లైంగిక నేరాలకు పాల్పడ్డారని లేదా అతడి అసాంఘిక కార్యకలాపాల్లో భాగస్వాములని అర్థం కాదు. కానీ ప్రపంచాన్ని వణికించిన ఒక సెక్స్ ట్రాఫికింగ్ నిందితుడి నెట్‌వర్క్‌లో అంతర్జాతీయ స్థాయి దిగ్గజాలు ఉండటం మాత్రం ప్రజల్లో చర్చకు దారితీస్తోంది. న్యూయార్క్ రాజకీయాల్లో ఎదుగుతున్న జోహ్రాన్ మమ్దానీ తల్లి పేరు ఇందులో రావడంతో రాజకీయంగా కూడా ఇది ప్రాధాన్యత సంతరించుకుంది.